క్లుప్తంగా

నియోజకవర్గ అధ్యక్షుడిగా నరేశ్

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ బీసీ యువజన సంక్షేమ సంఘం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఆకిటి నరేశ్ నియమితులయ్యారు. సోమవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మట్టరాజు యాదవ్ ఆదేశాల మేరకు సోమవారంనరేష్ ముదిరాజ్‌కు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ నియమక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సతీష్‌కుమార్, నాయకులు సూర్యతేజ, రామరాజు యాదవ్, శ్రీకాంత్, గోపి, నవీన్, విష్ణు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు అన్నదానం

మిర్యాలగూడ టౌన్ : శ్రీవాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా వాసవీ వనిత క్లబ్, వాసవీ మాతా క్లబ్‌ల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్, వాసవీ క్లబ్ రీజినల్ చైర్మన్ రాయపూడి భవాని, జోనల్ చైర్మన్ భోనగిరి లావణ్యలు మాట్లాడారు. అన్నదాన కార్యక్రమానికి గౌరు సునీత-రాంమ్మూర్తిలు సహకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు రమాదేవి, గుంటూరు అనిత, కార్యదర్శి గుండాల క్ష్మి, ట్రెజరర్ ఉషాబాల, నాగమణి, మాధవి, పద్మజ, విమల, శ్రీదేవి, తేజస్విని ఉన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజనాన్ని ఎంఈఓ మాతృనాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధిగా మెనూ పాటించలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఆయన వెంట హెచ్ఎం మంద సత్యనారాయణ, ఉపాధ్యాయులు కొర్ర లోక్యనాయక్, వంట సిబ్బంది ముత్యాలమ్మ, లక్ష్మమ్మ, సునీత, నాగమణి, ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీ బడుగుల పరామర్శ

పెద్దవూర : మండలంలోని నాయినివాని కుంట గ్రామానికి చెందిన యాదవ ఉద్యోగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నడ్డి బాలరాజు యాదవ్ అమ్మమ్మ బొలిగొర్ల మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆ కుటుంబాన్ని సోమవరాం రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

క్రీడలతో స్నేహభావం

దేవరకొండ : క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని దేవరకొండ సీఐ శ్రీనివాసులు అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు ప్రతి ఒక్కరిలో స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. దేవరకొండ ప్రాంత క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్వీటి, శ్రీనివాస్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కేవీపీఎస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : మండల తహసీల్దార్ కార్యాలయంలో కేవీపీఎస్ క్యాలెండర్, డైరీలను తహసీల్దార్ అనిల్‌కుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమడాల పరశురాములు, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొడిరెక్క రాధిక, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు దైద జనార్ధన్, తక్కళ్లపల్లి ఏసుబాబు, వెంకన్న పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు

మిర్యాలగూడ అర్బన్ : జిల్లా మంత్రి జగదీశ్ రెడ్డి పర్యటన సందర్భంగా అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని బీజేపీ పట్టణ కార్యదర్శి చిలుకూరి శ్యాం, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లంచర్ల అభి అన్నారు. సోమవారం మంత్రి పర్యటన సందర్భంగా నాయకులకు అరెస్టు చేసి టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించిన అనంతరం వారు మాట్లాడారు. మంత్రుల పర్యటనలకు ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నామన్నారు.

కబడ్డీ రాష్ట్ర జట్టుకు కార్తీక్ ఎంపిక



కార్తీక్‌ను అభినందిస్తున్న మెదక్ ఎస్పీ, ఎమ్మెల్యే రఘునందన్‌రావు

పెద్దవూర : మండలంలోని బాసోనిబావి తండాకు చెందిన రమావత్ కార్తీక్ కబడ్డీ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల మెదక్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జట్టు ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెదక్ ఎస్పీ, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందర్‌రావు కార్తీక్‌ను అభినందించారు. ఈ ఎంపికపై కుటంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

కోఆప్షన్ పదవుల భర్తీ ఎప్పుడో!

- మున్సిపల్ పాలకవర్గం ఎన్నికై రెండేళ్లు పూర్తి
- ఇంకా పూర్తికాని ప్రక్రియ
- ఎదురుచూస్తున్న ఆశావహులు



కో ఆప్షన్ సభ్యుల భర్తీ చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్ జావిద్

మిర్యాలగూడ టౌన్ : గ్రేడ్-1 మున్సిపాలిటీ అయిన మిర్యాలగూడ మున్సిపల్ కో ఆప్షన్‌ల పదవుల భర్తీ కోసం ఆశావహులు ఎదురు చూస్తున్నారు. పాలక మండలి కొలువుదీరి రెండేళ్లు దాటినప్పటికీ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియను మాత్రం నేటికీ చేపట్టలేదు. మిర్యాలగూడ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ అధికార పార్టీకే దక్కించుకున్న విషయం తెలిసిందే. అయితే గతంలో కౌన్సిలర్‌గా పోటీ చేసేందుకు అవకాశం దక్కని వారు కో ఆప్షన్ పదువులపై ప్రత్యేక దృష్టిని సారించారు. మున్సిపల్ కో ఆప్షన్ల ఎంపిక ప్రక్రియ పాలక వర్గం కొలువుదీరిన 45 నుంచి 65 రోజుల్లో నోటిఫికేషన్ రావాల్సి ఉంది. కానీ అప్పటి పరిస్థితుల కారణంగా వాయిదా వేసినట్లు కూడా తెలుస్తుంది.

నలుగురికి అవకాశం

నూతన మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపాలిటీలో నలుగురు కో ఆప్షన్ సభ్యులను నియమించుకునే అవకాశం ఉంది. మున్సిపాలిటీపై పూర్తి స్థాయిలో అవగాహన ఉన్నవారికి అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఈ నాలుగు పోస్టుల్లో ఇద్దరు మైనార్టీలు, ఒకరు క్రిస్టియన్ మైనార్టీ, మరోకటి జనరల్ నుంచి ఎన్నుకోవాల్సి ఉంటుంది. కాగా వీరిలో మహిళలకు కూడా సమాన అవకాశం కూడా కల్పించాల్సి ఉంటుంది. అయితే ఇటీవల మున్సిపల్ కౌన్సిలర్ సమావేశంలో కౌన్సిపల్ జావిద్ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కమిషనర్ రవీందర్‌సాగర్‌లకు కో ఆప్షన్లు భర్తీ చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసిన విషయం తెలిసిందే. ఇప్పటికైనా కో ఆప్షన్ల ప్రక్రియ త్వరతిగతిన చేపట్టాలని ఆశావహులు పేర్కొంటున్నారు. మున్సిపాలిటీలో ఇంతకు ముందు మున్సిపల్ చైర్మన్ కానీ కౌన్సిలర్‌కాని ఐదేళ్లు పూర్తి చేసుకొని మున్సిపాలిటీ పరిధిలో ఓటు హక్కును కలిగిన వారు, మున్సిపాలిటీ పరిధిలో సేవా కార్యక్రమాలు, మున్సిపాలిటీపై పూర్తి స్థాయి అవగాహన కలిగి రిటైర్డ్ ఉద్యోగులు కో ఆప్షన్ మెంబర్లుగా ఎంపిక చేసే అవకాశం ఉంటుంది. త్వరలోనే మార్గదర్శకాలు వెలువడే అవకాశాలున్నాయని మున్సిపల్ అధికారులు అంటున్నారు.

తీవ్ర పోటీ

మిర్యాలగూడ కో ఆప్షన్ పదవులకు ఇప్పటికే తీవ్రమైన పోటీ నెలకొంది. చాల మంది మాజీ కౌన్సిలర్లతో పాటు జనరల్‌కు కూడా మరింత మంది పోటీ పడుతున్నారు. అయితే అధికార పార్టీలో టికెట్ రాని వారు ఇప్పటికే ఆశావహులు కొంతమంది మంత్రి జగదీశ్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ల చుట్టూ తిరుగతూ కో ఆప్షన్ పదవి తనకే ఇవ్వాలంటూ విన్నవించుకుంటున్నారు. జనరల్ కో ఆప్షన్‌కు మాత్రమే గట్టిపోటీ జరిగే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. చట్ట సవరణతో కో ఆప్షన్ల పదవులకు సుమారు 20 నుంచి 30 మందికి పైగా పోటీపడుతున్నారు.

సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

డిండి : ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మాధవరం సునీతా అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో పోడు భూములపై తయారు చేసిన నివేదికను తమకు అందించాలని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్వేతకు సూచించారు. స్థానిక ఎంపీటీసీ ఏటి.రాధిక కృష్ణ డిండి పట్టణంలో వ్యవసాయ భూములు కోల్పోయిన రైతులకు పట్టాలు అందించేదకు కృషి చేయాలని సమావేశంలో పేర్కొనగా పట్టాలు ఇప్పిస్తామనితెలిపారు ఇప్పటి వరకే ఈ విషయం విద్యుత్ శాఖా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సహకారంతో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. స్థానిక పీఏసీఎస్ భవనం ప్రహారీ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం మండల పరిధిలోని చెర్కుపల్లిలోనున్న శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయానికి వెళ్లే సీసీరోడ్డును ఆయన ప్రారంభించి కొనసాగుతున్న ఆలయ ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, రైతుబంధు అధ్యక్షుడు ఆర్‌వీఆర్, పీఏసీఎస్ చెర్మన్‌లు శ్రీనివాసరావు, నాగార్జున్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి బీరప్ప, సర్పంచ్ సాయమ్మ కాశన్న, సుధామణీ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేష్, ఎంపీటీసీ వెంకటయ్య,మల్‌రెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి, జంగారెడ్డి, గిరమోని శ్రీను, మేకల కాశన్న, బల్మూల తిర్పతయ్య, గుర్రం సురేష్, ఖలీం, రషీద్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామకార్యదర్శులు, మండలాధికారలులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం



బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దారుఢ్యానికి దోహదపడుతాయని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా టీఎన్జీఓ మిర్యాలగూడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో భాగంగా బ్యాడ్మింటన్ పోటీలను రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు మంత్రవాది శ్రవణ్‌కుమార్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి కిరణ్‌కుమార్, నాయకులు కొణతం చంద్రారెడ్డి, హ బీబ్, నారాయణస్వామి, లక్ష్మన్న, వెంకట్, జానిపాషా, నుస్రత్అలీ, కృష్ణనాయక్, అజీమ్, మౌలానా, దయాకర్‌రెడ్డి, ప్రసాద్, సైదులు, సోమ్లా నాయక్, శ్రీకాంత్, రాహుల్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

పట్టణంలోని 34, 35 వార్డుల నుంచి కాంగ్రెస్ నాయకులు దైద వెంకటేశ్వర్లు, దైద రాజులతోపాటు మరో 200మందికి పైగా కాంగ్రెస్ కార్యకర్తలు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఉబ్బపల్లి మధుసూదన్, మాజీ కౌన్సిలర్ దైద సోముసుందర్ నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బాసాని గిరి, ఎండీ.షోయబ్, నల్లగంతుల నాగభూషణం, లావూరి శ్రీనునాయక్, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, పిన్నబోయిన శ్రీనివాస్, ఫయాజ్, శివ, కృష్ణ, రమేష్, విష్ణు, రాందాస్, వెంకటేశ్వర్లు, విజయ్, రోహిత్, రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

పెద్దవూర : మండలంలోని నాయినివానికుంట గ్రామానికి చెందిన యాదవ ఉద్యోగుల సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు నడ్డి బాలరాజ్‌యాదవ్ అమ్మమ్మ మల్లమ్మ, పులిచర్ల ఎంపీటీసీ దేవసాని లక్ష్మమ్మ అత్తగారు దేవసాని వజ్రమ్మ దశదిన కర్మలు సోమవారం ఆయా గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ ఆయా గ్రామాలకు వెళ్లి వారి దశదిన కర్మకు హాజరై మల్లమ్మ, వజ్రమ్మల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ రవినాయక్, సత్యనారాయణరెడ్డి, బ్రహ్మారెడ్డి, దేవసాని శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి



హాలియా హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ పద్మావతి

హాలియా : సమాజంలోని అన్ని రంగాల్లో ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో బాలికలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో షీ టీం ఎస్ఐ వెంకటరమణారెడ్డి, బిక్షం, హైస్కూల్ హెచ్ఎం గుండా కృష్ణమూర్తి, సూపర్ వైజర్లు రమాదేవి, సరిత, నాగమణి, విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్స్ విజయ, వజ్రమ్మ, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

పెద్దవూర : మండలంలోని వెల్మగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కమలాభాయి మాట్లాడుతూ ఆడపిల్లలకు చట్టాలు, బాధ్యతలు, పరిశుభ్ర రక్తహీనత నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రావుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మహేష్, విజయ్‌రెడ్డి, కృష్ణ బాబు,శ్రీలత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : బాల్య వివాహాలు, అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు సునీత, రజిని, నాగమణిలు అన్నారు. సోమవారం జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమార్, ఉపాధ్యాయురాలు రమణి, అంగన్‌వాడీ టీచర్లు రోజా, పద్మ, జయమ్మ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని బాధితుల ఆమరణ దీక్ష



దీక్ష చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

హాలియా : పంగవానికుంటలో రోడ్డును ఆక్రమించుకొని దారి మధ్యలో పోసిన గుళలకురాళ్లను తొలగించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినా పంచాయతీ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అతడిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పంగవానికుంట గ్రామానికి చెందిన చెన్ను గోవిందరెడ్డి, అరుణ దంపతులు సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట అమరణ నిరాహార దీక్ష చేపట్టారు. వీరికి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి తమ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు చెన్ను గోవిందరెడ్డి, అరుణ, రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డితో కలిసి వారు మాట్లాడారు. పంగవానికుంట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద తాము ఐదు గుంటల ఇంటి స్థలాన్ని 2007లో కొనుగోలు చేశామన్నారు. ఇల్లు కట్టుకున్న సమయంలో ఇంటికి వెళేలందుకు దారి ఇచ్చిన అమ్మకందారు ప్రస్తుతం భూముల ధరలు పెరగడంతో ఇంటి దారిని ఆక్రమించి రాళ్ళకుప్పలు పోసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఏడాది కాలంగా పోరాడుతున్న తమకు న్యాయం చేయకుండా ఆక్రమణదారులకు ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి వత్తాసు పలుకుతున్నారన్నారు. దారి పంచాయతీ విషయంపై గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టును ఆశ్రయించగా దారి మధ్యలో పోసిన గుళకరాళ్ళను తొలగించాలని 2022 డిసెంబర్ 7న కోర్టు తమకు తీర్పు ఇచ్చిందన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, డీపీఓకు తెలిపినా పట్టించుకోక పోవడం బాధకర మన్నారు. అంగవైకల్యంతో ఉన్న తాను ఏడాది కాలంగా అధికారుల చుట్టూ తిరిగినా న్యాయం జరగలేదన్నారు. ఎంపీఓ ఆక్రమణదారులకు సహకరిస్తూ కోర్టు తీర్పును లెక్క చేయడం లేదని తమకు న్యాయం జరిగే వరకూ అమరణ నిరాహార దీక్ష చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు, ఐద్వా మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, పద్మ, ధనమ్మ, సారమ్మ తదితరులు ఉన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం స్ఫూర్తిదాయకం



మిర్యాలగూడ టౌన్ : నేతాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



చింతపల్లిలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

దేవరకొండ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను సోమవారం దేవరకొండలో ఏబీవీపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోపిచంద్ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హరీశ్, కమలాకర్, శివ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

23హెచ్ఎల్ఏ205 జేఎన్వీలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దవూర : మండలంలోని చలకుర్తి క్యాంపు జవహర్ నవోదయ విద్యాలయంలో సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జేఎన్వీ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ స్వర్ణలత, అధ్యాపకులు కుల్దీప్‌సింగ్, విష్ణువర్ధన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో నేతాజీ మెమోరియల్ హైస్కూల్ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీనగర్‌లోని నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ నేతాజీ జయంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్రపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలతో పాటు దేశభక్తి గేయాల పోటీలు నిర్వహించినట్లు ట్రస్మాఫెస్-1పట్టణ అధ్యక్షుడు శ్రీపతి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీమ్లానాయక్, టీచర్లు శివకుమార్, నూరి బేగం, అలివేలు, డి. సునిత, కళ్యాణి, రేణుక, శిరీష, సునిత, సత్యం, సైదమ్మ, వినోద్ తదితరులున్నారు.

చింతపల్లి : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేశ్‌యాదవ్, కనిగిరి గోవర్ధన్, సందేపట్ల రాజేశ్‌సాగర్, లక్ష్మణ్‌సాగర్, బొడ్డు మహేశ్, రాజు, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలను సోమవారం పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ టి.వెంకటరమణ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో ఆర్డినేటర్ బిక్షమయ్యగౌడ్, రామిరెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సమీఖాద్రీ, పరంగి రాము, చెన్నబోయిన నర్సమ్మ, శాంతికుమారి, నజీర్, ప్రవీణ్, సంతోష్ తదితరులున్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

హాలియా : అనుముల మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రామడుగు, శ్రీనాథపురం, పాలెం గ్రామాల్లో ఆపార్టీ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. రామడుగు గ్రామ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మందడి సుధాకర్ రెడ్డి, ఆవుల యాదయ్య, శ్రీనాథపురం గ్రామ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బిళ్లకంటి మహేశ్, పేర్ల కొండల్, పాలెం గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణమూర్తిలతో పాటు మిగతా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చంద్రారెడ్డి, నాయకులు రాజేందర్ రెడ్డి, సైదిరెడ్డి, అనంతరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి బానుచందర్‌రెడ్డి, నకిరేకంటి సైదులు, సత్తయ్య, శ్రీనివాస్, నాగిరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, కోటయ్య, వెంగల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, సత్యనారాయణ, కొండల్, సత్యం, లక్ష్మయ్య, హనుమయ్య తదితరులు పాల్గొన్నార

హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ ధర్నా



నిరసనకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ : సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట విద్యార్థులు నిద్ర చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మద్దతు తెలిపారు. కాగా నిరసన చేస్తున్న విద్యార్థులను ఆందోళన విరమించాలని పోలీసులు తెలపగా కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లకు, గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టళ్లలోని విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, కొర్ర సైదానాయక్, జగన్‌నాయక్, వీరన్న, సంపత్, ఆకాశ్, ఉపేందర్, రవి పాల్గొన్నారు.

యువజన జేఏసీ మండల అధ్యక్షుడిగా రమేశ్‌గౌడ్

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల బీసీ పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షుడిగా కలగొని రమేశ్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చింతపల్లి సతీశ్‌గౌడ్ నియామకపత్రం అందజేశారు. అలాగే మండల ఉపాధ్యక్షుడిగా బొడ్డుపల్లి ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శిగా కుందారపు సాయన్నయాదవ్, కోశాధికారిగా కొండమీది మల్లేశ్‌లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి మల్లేశ్, కొప్పుల శివకుమార్, బొడ్డుపల్లి రామకృష్ణ, అంజి, చారి తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ను సద్వినియోగం చేసుకోవాలి



కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి

అడవిదేవులపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి కొండల్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమకాన్ని పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి, మండల వైద్యాధికారులు డాక్టర్ ఉపేందర్, నిపున్, సీహెచ్ఓ షాహిద్, ఎంపీడీఓ మహ్మద్ షరీఫ్, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

హాలియా : అంధత్వ నివారణకే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తోందని జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం పేర్కొన్నారు. సోమవారం అనుముల మండలంలోని చల్మారెడ్డి గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న రోగులకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రావుల చిన్న బిక్షం, ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షుడు రావుల రాంబాబు, గ్రామ సర్పంచ్, డాక్టర్లు, అధికారులు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై ఎంపీపీ ఆగ్రహం

చందంపేట : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ పార్వతి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి ఒక్క అధికారి కూడా రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. సమావేశానికి ఐదుగురు సర్పంచులే హాజరు కావడంతో సమావేశానికి ప్రజాప్రతినిధులు రావడానికి ఎందుకు ఇబ్బందులు పడుతున్నారని ప్రశ్నించారు. మూడు నెలలకొకసారి నిర్వహించే సమావేశానికి అధికారులు తమ కింది స్థాయి అధికారులను పంపడం ఏంటని, సమయపాలన పాటించకుండా హాజరుకాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ రాములునాయక్, కోఆప్షన్ సభ్యుడు సాధిక్, ఎంపీటీసీలు మల్లయ్య ఉనారు.



నిడమనూరు మార్కెట్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న చంద్రారెడ్డి, పాలకమండలి సభ్యులు



మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



నిడమనూరు మార్కెట్ చైర్మన్‌గా ఎన్నికైన మర్ల చంద్రారెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న రాజేంద్రనగర్ సర్పంచ్ సునీత వెంకట్‌రెడ్డి, తదితరులు



నిడమనూరు పీఏసీఎస్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే భగత్, ఎంపీ బడుగుల , డీసీసీబీ చైర్మన్